# ఈవీఎంలలో పారదర్శకత ఎంత?

- యంత్రాలపై అనుమానాలు పోని పార్టీలు
- ఎన్నిమార్లు పరీక్షించినా మళ్లీ సందేహాలు
- ఎన్నికల నేపథ్యంలో మరోసారి తెరపైకొచ్చిన ఈవీఎంల అంశం




హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): దేశంలో దాదాపు పాతిక సంవత్సరాలుగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం)ను ఉపయోగిస్తున్నప్పటికీ ప్రతిసారీ ఎన్నికల సందర్భంగా వాటి పనితీరుపై సందేహాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. అనేకసార్లు పరీక్షించిన తరువాతే వాటిని ఉపయోగంలోకి తెచ్చినప్పటికీ, పోలింగ్‌కు ముందు ఆయా పార్టీల ఏజెంట్ల సమక్షంలో వాటిని పరీక్షించి చూపిస్తున్నా ఈ సందేహాలు ముగియడంలేదు. మన దేశంలో అనేక దశాబ్దాలపాటు బ్యాలెట్ పేపర్ల విధానమే అమలులో ఉన్నప్పటికీ వివిధ కారణాలతో ఈవీఎంలను ప్రవేశపెట్టారు. ఎన్నికల కమిషన్‌కు చెందిన సాంకేతిక నిపుణుల కమిటీ (టీఈసీ) ఆధ్వర్యంలో ప్రభుత్వరంగ సంస్థలైన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెంగుళూరు), ఈసీఐఎల్, హైదరాబాద్ వీటిని తయారుచేస్తున్నాయి. ఈవీఎంలను ప్రవేశపెట్టడానికి ముందు ఎన్నికల కమిషన్ ఎంతో కసరత్తు చేసింది. ఆయా పార్టీల నేతలు, సాంకేతిక నిపుణుల సమక్షంలో అనేకసార్లు వీటి పనితీరును పరీక్షించింది. సెల్‌ఫోన్, బ్లూటూత్ సహా ఇతర ఎటువంటి పరికరంతోనూ వీటిని ఆపరేట్ చేసే అవకాశం లేదని తేల్చింది. అంతా సంతృప్తి చెందిన తరువాతే వీటిని ప్రవేశపెట్టారు.

### ఈవీఎంల పనితీరు ఇలా

ఈవీఎంలో మూడు యూనిట్లుంటాయి. ఇవి బ్యాటరీ బ్యాకప్‌తో పనిచేస్తాయి కాబట్టి వీటికి విద్యుత్తుతో పనిలేదు. ఒక్కో ఈవీఎంలో 2000 వరకు ఓట్లను రికార్డుచేసే వీలుంటుంది. ఒక్కో బ్యాలెట్ యూనిట్‌లో నోటాసహా 16 మంది అభ్యర్థులకు అవకాశం ఉంటుంది. ఒక్కో ఈవీఎం 15 ఏండ్లపాటు పనిచేస్తుంది. ఒక్క నిమిషానికి నాలుగు ఓట్లను మాత్రమే వేయవచ్చు. దీంతో సెక్యూరిటీ సిబ్బంది కళ్లుగప్పి రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఎంతమాత్రం ఉండదు.

### ఈవీఎంల ఉపయోగం, నిషేధం ఉన్న దేశాలు

యూరప్, ఉత్తర అమెరికాలోని దేశాలు ఈవీఎంలకు దూరంగా ఉన్నాయి. ఈవీఎంలపై అధ్యయనం చేసిన, ఉపయోగించిన దేశాలు 31 ఉన్నాయి. ఇందులో నాలుగు దేశాలు జాతీయ ఎన్నికల్లో వీటిని ఉపయోగిస్తుండగా, 11 దేశాలు చిన్న చిన్న ఎన్నికలకు వీటిని ఉపయోగిస్తున్నాయి. ఇంగ్లండ్, ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్స్, అమెరికా తదితర దేశాలు పారదర్శకత లోపించిందని ఈవీఎంలను నిషేధించడం గమనార్హం. ఈవీఎంలను నిషేధించిన దేశాలన్నీ సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన పెద్ద దేశాలు కావడంతో మన దేశంలో కూడా కొన్ని పార్టీలు ఇదే విధమైన డిమాండ్ చేస్తున్నాయి.

### వ్యాజ్యాన్ని కొట్టివేసిన సుప్రీం...

ఈవీఎంలకు వ్యతిరేకంగా దాఖలైన కేసులను పలుమార్లు న్యాయస్థానాలు కొట్టివేశాయి. ఈ క్రమంలోనే ఇటీవల ఈవీఎంల సోర్స్ కోడ్ (సాఫ్ట్‌వేర్, దాని పనితీరుకు సంబంధించిన వివరాలు)పై స్వతంత్ర సంస్థ ద్వారా దర్యాప్తు నిర్వహించాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని గత ఏడాది సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈవీఎంలలో అవకతవకలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన కేసును గత మార్చిలో సుప్రీంకోర్టు కొట్టివేసింది. కాగా, కాంగ్రెస్‌సహా పలు విపక్షపార్టీలు వీవీప్యాట్‌లో వచ్చే స్లిప్‌లను అన్నింటినీ లెక్కించాలని కోరుతున్నాయి. దీంతో ఓటింగ్ మెషీన్‌లో ఏమైనా పొరపాట్లు జరిగితే తెలుస్తుందని వారు పేర్కొంటున్నారు.

# ఏపీలో కూటమికి గ్లాస్ గండం

**స్వతంత్ర అభ్యర్థులకు గాజుగ్లాస్ గుర్తు - ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం**

హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి గాజుగ్లాసు గండం పొంచి ఉన్నది. జనసేన పార్టీ గాజుగ్లాసు గుర్తు చాలా చోట్ల స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల సంఘం కేటాయించింది. ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు కూటమిగా ఏర్పడి, జనసేనకు 21 అసెంబ్లీ, రెండు లోక్‌సభ స్థానాలు కేటాయించారు. ఈ పార్టీ సింబల్ గాజు గ్లాస్ గుర్తు టీడీపీ, బీజేపీ అభ్యర్థులు ఉన్న దాదాపు 50 నుంచి 70 నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల సంఘం కేటాయించింది. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి జనసేనకు గుర్తింపు లేకపోవడంతో ఆ పార్టీ గుర్తు ఫ్రీ సింబల్ జాబితాలోకి వెళ్లింది. స్వతంత్ర అభ్యర్థులు కోరితే వారికి ఆ సింబల్‌ను కేటాయించే అవకాశం ఉండటంతో వివిధ పార్టీల నుంచి రెబల్ అభ్యర్థులుగా, స్వతంత్రులుగా పోటీ చేసిన వారు గాజు గ్లాసు గుర్తుకు ప్రాధాన్యం ఇచ్చారు. స్వతంత్ర అభ్యర్థుల్లో మెజార్టీ గాజుగ్లాసు గుర్తును పొందడటంతో టీడీపీ, బీజేపీ అభ్యర్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. జనసేన అభ్యర్థి అనుకొని స్వతంత్ర అభ్యర్థికి ఓట్లు వేస్తే విజయసమీకరణాలు మారుతాయని కూటమి నేతలు టెన్షన్ పడుతున్నారు. ఇప్పటివరకు ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు విజయవాడ పార్లమెంటుతోపాటు గాజువాక, విజయనగరం, భీమిలీ, మదనపల్లి, మైదుకూరు, జగ్గయ్యపేట, మచిలీపట్నం అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తు కేటాయించినట్టు తెలిసింది.

# కోనసీమ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**నలుగురు యువకుల దుర్మరణం.. మరో నలుగురికి తీవ్రగాయాలు**

హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): ఆంధ్రప్రదేశ్‌లోని కోనసీమ జిల్లా భట్నవిల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అమలాపురం రూరల్ మండలం భట్నవిల్లి వద్ద లారీని ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతులను నవీన్ (22), జతిన్(26), నల్లి నవీన్ (27), అజయ్(18)గా పోలీసులు గుర్తించారు. వారిలో ముగ్గురు మామిడికుదురు మండలం నగరం గ్రామ వాసులుగా, మరొకరు పీ గన్నవరం మండలం మానేపల్లికి చెందిన వారని చెప్పారు. యానాంలో పుట్టినరోజు వేడుకలు చేసుకుని పాశర్లపూడికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. క్షతగాత్రులను స్థానికుల సహాయంతో పోలీసులు దవాఖానకు తరలించారు. డ్రైవర్ మద్యం మత్తులో ఆటోను వేగంగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.

## ఏపీ సెక్రటేరియట్ ఉద్యోగులకు
# ఇండ్ల స్థలాల కేటాయింపుపై స్టే

- తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు
- తదుపరి విచారణ సెప్టెంబర్‌కు వాయిదా

హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) సమీపంలోని విలువైన భూములను గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ సెక్రటేరియట్ ఎంప్లాయీస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వంతోపాటు ఆ సొసైటీకి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. రాజేంద్రనగర్ మండలం నెక్నాంపూర్‌లో 55 ఎకరాలు, శామీర్‌పేట మండలం జవహర్‌నగర్‌లో 100 ఎకరాలు కేటాయించడాన్ని సమర్థిస్తూ ఈ ఏడాది జనవరి 3న హైకోర్టు ఇచ్చిన తుది తీర్పుపై స్టే విధించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన ప్రజాప్రయోజన వాజ్యంపై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. 2010లో ఉమ్మడి ఏపీ ప్రభుత్వం నిబంధలనలకు విరుద్ధంగా ఈ భూములను కేటాయించిందని, అప్పట్లో రూ.525 కోట్ల విలువ ఉన్న ఈ భూములను ఎకరం రూ.2 లక్షల చొప్పున కేవలం రూ.3.10 కోట్లకే కట్టబెట్టిందని పిటిషనర్ తరపున సీనియర్ అడ్వకేట్ గంద్ర మోహన్‌రావు, మోహిత్‌రావు వాదించారు. ఏపీ సచివాలయ ఉద్యోగులు దారిద్ర్యరేఖకు దిగువన లేరని, అందువల్ల ఈ భూములను కేటాయింపును రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు ధర్మాసనం స్టే విధించింది. ప్రతివాదులకు నోటీసులు జారీచేసి.. తదుపరి విచారణను సెప్టెంబర్ మొదటి వారానికి వాయిదా వేసింది.

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

**Format-C2**

(For political party to publish in website, newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party

(As per the Judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors.Vs.Union of India & Anr.)

Name of political party : **BHARAT RASHTRA SAMITHI**

*Name of Election : **GENERAL ELECTIONS TO HOUSE OF THE PEOPLE (LOK SABHA)-2024**

Name of State/~~UT~~ : **TELANGANA**

| 1 | 2 | 3 | 4 | | 5 | | |
|---|---|---|---|---|---|---|---|
| Sl. No. | Name of Constituency | Name of candidate | (A)Pending Criminal Cases | | (B)Details about cases of conviction for criminal offences | | |
| | | | Name of Court, Case No. & status of the cases (s) | Sections of the Acts concerned & brief description of offence (s) | Name of Court & date (s) of orders(s) | Description of offence (s) & Punishment imposed | Maximum Punishment Imposed |
| 1 | 1-ADILABAD (ST) | ATHRAM SAKKU | **PRL., JFCM -ASIFABAD**<br>1.159/2017<br>2.50/2017<br>3.51/2017<br>4.179/2017<br>5.180/2017<br>**JFCM, UT-NOOR**<br>1.269/2017<br>2.261/2017<br>3260/2017<br>4.259/2017<br>5.258/2017<br>6.257/2017<br>7.256/2017<br>8.255/2017<br>9.254/2017<br>10.253/2017<br>11.276/2017<br>12.272/2017<br>13.268/2017<br>14.265/2017<br>15.266/2017<br>16.270/2017<br>17.271/2017<br>18.273/2017<br>19.275/2017<br>20.250/2017<br>21.249/2017<br>22.251/2017<br>23.252/2017<br>24.267/2017<br>25.246/2017<br>26.245/2017<br>27.247/2017<br>28.274/2017<br>29.264/2017<br>30.263/2017<br>31.262/2017<br>32.46/2017<br>33.45/2017<br>34.44/2017<br>35.43/2017<br>36.42/2017<br>37.41/2017<br>38.40/2017<br>39.38/2017<br>40.39/2017<br>41.112/2017<br>42.113/2017<br>**(ALL CASES ARE IN CRIME STAGE)** | U/s.153A Allegation of promoting disharmony, enmity or feeling<br>427- Allegation of Mischief and causing damage to property<br>143– Allegation of Un-lawful Assembly<br>147- Allegation of guilty of rioting<br>148- Allegation of using deadly weapon<br>120(B)- Allegation of criminal conspiracy<br>395-allegation of Decocting<br>436-Allegation of mischief by fire<br>398-Allegation of robbery<br>188-Allegation of Disobedience to order duly promulgated by a public servant<br>448-Allegation of trespass<br>443-Allegation of committing of trespass<br>307- Allegation of Attemptive Murder<br>457-Allegation of lurking house trespass<br>380- Allegation of Theft in building<br>332-Allegation of causing Harm to public servant<br>435-Allegation of Mischief by fire<br>353-Allegation of assault,<br>307 IPC, Sec-3 of PD Act. Allegation of at emptive murder and causing damage to public property | -NA- | -NA- | -NA- |
| 2 | 5-ZAHEERABAD | GALI ANIL KUMAR | 1.Charges not framed FIR No. 123/ 2024 of Ameenpur PS, Sanga reddy<br>2.Charges not framed FIR No. 441/ 2023 of Ameenpur PS, Sanga reddy<br>3.JFCM, Narsapur CC No.474 of 2023 FIR No.294/ 2023 of Narsapur PS, Sanga Reddy<br>4. Spl.JFCM, Medak Court STC No.4722/ 2022 FIR No.92/ 2022 of Medak town PS<br>5.1-JFCM, Sangareddy Court CC. No: 117 of 2021 FIR No.97/ 2019 of Siddipet Rural PS<br>6. 2-JFCM, Sangareddy Court CC No.876 of 2019 FIR No:626/ 2018 of Ramachandrapuram PS Cyberabad | Section 447, 427 of IPC & 3 of PD PP Act An allegation of trespass & damaged public property<br>Section 447, 427 of IPC & 3 of PDPP Act An allegation of trespass & damaged public property<br>Section 188, 285,290,171E of IPC & Sec.123 (a) Rep.of People Act An Allegation Disobedience to order duly promulgated by public servant<br>Section 186 & 184 R/w 34 of IPC An Allegation Disobedience to order duly promulgated by public servant<br>Section 171(F), 188 of IPC and Sec.123 of RP Act An allegation Disobedience to order duly promulgated by public servant<br>Section 341, 290,188 of IPC & 21/76CPA An allegation of conducting public meeting without permission | -NA- | -NA- | -NA- |
| 3 | 6-MEDAK | PARUPATI VENKAT RAMA REDDY | -Not Applicable-Cr.No:112/ 2024, Date:08.04. 2024 P.S.Siddipet-III Town | U/S. 188,171-B, r/w 171-E IPC It is alleged that without prior permission of Assistant Returning Officer a meeting was conducted with Govt. Employees and arranged meals to entice them | -NA- | -NA- | -NA- |
| 4 | 7-MALKAJGIRI | RAGIDI LAXMA REDDY | 1.Not Yet Numbered, Hon'ble XVII ACMM, Nampally, Hyderabad FIR No.105/ 2024, Jubilee Hills Police Station | U/s.324,323,50 4,427506 of IPC Allegation of causing hurt provocation, causing damage and loss, criminal intimidation etc., | -NA- | -NA- | -NA- |
| 5 | 8-SECUNDERABAD | PADMA RAO.T | 1.XVII Additional Chief Metropolitan Magistrate, Nampally Criminal Court, Hyderabad, Chargesheet Not Filed. FIR NO.133/ 2024, Musheerabad P.S.<br>2.XXII Additional Chief Metropolitan Magistrate Court,City Civil Court, Secunderabad, Hyderabad District Market PS CC No: 323/2024 FIR No. 233/ 2023/Market Police Statoin Secunderabad<br>3.X Additional Chief Metropolitan Magistrate Court City Civil Court, Secunderabad Hyderabad Dist.Of Chilkalguda P.S. CC.No: 389/2024 FIR No.758/ 2023/Chilakalguda Police Statoin Secunderabad | Sec.188, IPC, 6gg of Hyderabad City Police Act. Flying Squad team lodged complaint before Musheerabad P.S. Alleging that BRS Party conducted a Meeting in which Padmarao Goud, Muta Gopal and other BRS Party Leader attended at Heritage Function Palace, Musheerabad Main Road and tied party flags and Flexis outside the function Hall as such violated the Model Code of Conduct.<br>143,188,290 IPC R/W 149 IPC Flying Squad team filed complaint before market police station alleging that without having prior permission from the concerned returning officer to make huge gathering after 10.00PM. As such the accused created nuisance and inconvenience to the public.<br>188,171(H),171 (F) R/W 34IPC & SEC-21/76 of CP Act The flying Squad filed a complaint before chilkalguda P.S. Alleging that they found a meeting was conducted with a banner written as "Christavula Aathimya Sammelana" Secunderabad constituency in support of Theegulla Padma Rao Garu without obtaining permission from Returning Officer as such the case is registered | Metropolitan Magistrate for Railways, Secunderabad CC.No: 852 of 2012 23.11. 2016 | U/s 147 of Railway Act, all the accused persons pleaded guilty and the Hon'ble Court found their pleading guilty to be voluntary and accordingly convicted U/s 252 of Cr Pc however with regard to the quantum of sentence to be imposed, the accused persons submitted that their guilty of offence out of anxiety for getting Telangana State and they never involved any offence and pleaded mercy to take lenient view hence Hon'ble court inclined to extended the benefit under the provisions of probation of offenders act and pleased to release accused persons A1 to A8 U/s 3 of probation of Offenders Act 1958 | Released U/s 3 of P.O. Act 1958, after due admonition |
| 6 | 9-HYDERABAD | SRINIVAS YADAV GADDAM | 1.Nil FIR No.188/ 2023, Sultan Bazar Police Station<br>2.Nil FIR NO.134/ 2018, Kachi guda, Police Station<br>3.The Principal Special Judge for | U/s.509 and 506 of IPC Allegation of Threatening and Criminal intimidation<br>U/s.448 and 427 of IPC Allegation of Trespassing and Mischief and cause damage<br>U/s.403,409,420, 477-A, IPC & r/w 120(B) & | -NA- | -NA- | -NA- |